
# సబ్బండ వర్ణాలు బీఆర్‌ఎస్ వైపే

- తాండూరులో మారిన రాజకీయ సమీకరణాలు
- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న కుల సంఘాలు




తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న విశ్వకర్మలు, రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

తాండూరు, నవంబర్ 1: గడిచిన తొమ్మిదిన్నరేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో సబ్బండ వర్ణాల ప్రజలు బీఆర్‌ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారు. కులమతాలకు అతీంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి మద్దతు పలుకుతున్నారు. నీ వెంటే మేము..మీ గెలుపు మా భరోసా అంటూ హామీ ఇస్తున్నారు. దీంతో తాండూరులో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారాయి. తాండూరులో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై... భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేపట్టడంతో ప్రజలు, వివిధ కుల సంఘాలు తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం చాల సంతోషమని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల విశ్వకర్మలు, బీసీ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ సంఘాల ప్రతినిధులు తనను కలిసి ఆశీర్వదిస్తూ మద్దతు తెలుపుడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాండూరు అభివృద్ధికి బీఆర్‌ఎస్‌లోకి స్వచ్ఛందంగా వస్తుండడం అభినందనీయమన్నారు. మంచి మనస్సుతో 'కారు' గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపిస్తే తాండూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలకు కనిపిస్తున్న కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలను ఎవరు నమ్మరాదని సూచించారు. ప్రతి నిత్యం ప్రజలతోనే ఉంటూ ప్రజా సంక్షేమం, తాండూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తనను ప్రజలందరు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీసీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ చేయూత

తాండూరు, నవంబర్ 1: బీసీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ సర్కార్ చేయూతనిస్తున్నదని, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్‌తో పాటు కుల గణన, జన గణన చేపట్టాలని బీజేపీ, కాంగ్రెస్‌ను కోరితే పట్టించుకోలేదని బీసీ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు, తాండూరు నియోజక వర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీతో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. 70 ఏండ్లుగా ఏమీ చేయని కాంగ్రెస్, బీజేపీలు ఇప్పుడు బీసీలకు మేలు చేస్తామని చెప్పడం హాస్యా స్పదంగా ఉన్నదని తెలిపారు. మొదట కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చారని అన్నారు. మత్స్య, నేత, గీత, యాదవ, రజక, నాయి బ్రాహ్మణ, విశ్వకర్మ, అత్యంత వెనుకబడిన బీసీ వర్గాలను ఆదుకున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బీసీలకు అండగా నిలిచిన ప్రభుత్వానికి బహుజనులు కూడ అండగా నిలుస్తారని చెప్పారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి బీసీల డిమాండ్లను గుర్తించి సేవలు చేశారని తెలిపారు. ముఖ్యంగా రూ. 2 కోట్ల నిధులతో తాండూరులో బీసీ సమీకృత భవన నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. అర్హులైన బీసీలకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి ఆదుకున్నారని పేర్కొన్నారు. తాండూరు అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం సేవకుడిలా పనిచేస్తున్న రోహిత్‌రెడ్డికి బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మద్దతు ప్రకటించారని తెలిపారు. దీంతో తాండూరులో బీసీ సంఘం కూడ బీఆర్‌ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ అత్యధిక మెజార్టీతో విజయం సాధించుటకు బీసీ సంఘం ఆధ్వర్యంలో గడపగపకూ ప్రచారం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు సయ్యద్ షుకుర్, వెంకటేశ్, జ్యోతి, బసంత్, లక్ష్మణ్‌చారి, శ్రావణ్, నరేందర్, రజక సంఘం జిల్లా కన్వీనర్ కృష్ణ, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పరమేశ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరన్న, కుమ్మరి సంఘం ప్రతినిధి శంకర్, రాజ్‌పుత్ సంఘం ప్రతినిధి బాలాజీ తదితరులున్నారు.



వికారాబాద్, నవంబర్ 1 : బీఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నాయని, బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత తెలిపారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లిలో ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఆమె వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పావని, కిరణ్‌పటేల్, పుష్పలతారెడ్డి, అనంత్‌రెడ్డి, గోపాల్, నవీన్ కుమార్, అనిత, రామస్వామి, రాజలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ముద్ద దీప, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు తిమ్మని శంకర్, నర్సింహులు, నర్సింహారెడ్డి ఉన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం: బీఆర్‌టీయూ

వికారాబాద్, నవంబర్ 1: బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు నిరంతరం కృషి చేస్తామని, నాలుగు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే స్థానాలను గెలుకోవడం ఖాయమని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు భూమోళ్ల కృష్ణయ్య అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ రంజిత్‌రెడ్డిల సహకారంతో వికారాబాద్ ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు నాలుగు ఎమ్మెల్యే స్థానాలు గెలిపించుకుంటామన్నారు. పార్టీ గెలుపుకు మండలాల వారిగా కమిటీలు వేసి ప్రచారాలు ముమ్మరం చేసి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. మూడో సారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో ఎలాంటి గొడవలు లేకుండా అందరం కలిసి మెలసి పార్టీ కోసం పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సురేశ్ తదితరులు ఉన్నారు.

## ప్రచారం చేసిన ఆర్తీరెడ్డి, ప్రమోదినీదేవి

తాండూరు, నవంబర్ 1: తాండూరు మరింత అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గ ప్రజలందరూ రోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించుకోవా లని రోహిత్‌రెడ్డి భార్య ఆర్తీరెడ్డి, తల్లి ప్రమోదినీదేవి అన్నారు. బుధవారం ఆర్తీరెడ్డి తాండూరు మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయగా ప్రమోదినీదేవి యాలాల మండల పరిధిలోని గ్రామాల్లో స్థానిక నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు.కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు షురువైతాయని, కుర్చీ కోసం కొట్లాడే నాయకులను ప్రజలు నమ్మరాదని సూచించారు. తాండూరు నియోజక వర్గం అభివృద్ధికి రూ.1672.49 కోట్లు, ప్రజా సంక్షేమ పథకాలకు రూ.1648.12 కోట్లు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిదేనని తెలిపారు.



రోహిత్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్న ఆర్తీరెడ్డి



బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో చూపుతూ ప్రచారం చేస్తున్న ప్రమోదినీదేవి

## బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెలే ఆనంద్



మర్పల్లి/ధారూర్, నవంబర్ 1: బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమమని, మరోసారి ఎమ్మెల్యేగా ఆనంద్‌ను ఆశీర్వదించి గెలిపించాలని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిసి బంట్వారం మండల పరిధిలోని మద్వాపూర్, తొర్మామిడి, బస్వాపూర్, బొపునారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణలో శాంతియుతంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. 24 గంటల కరెంటు ఇచ్చే రాష్ట్రంలో 5 గంటల కరెంటు గురించి మాట్లాడుతూ కుప్పిగంతులు వేసే కాంగ్రెస్‌ను తరిమికొట్టాలన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు మూడో సారి సీఎంగా కేసీఆర్‌ను, ఎమ్మెల్యే గా ఆనంద్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.. అనంతరం తొర్మామిడిలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయ్యాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనంద్ ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్, అల్లాపూర్, రాంపూర్, అంపల్లి, గురుదొట్ల, పులిచింతల మడుగు తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాలను మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు.. ఆయా కార్యక్రమంలో ధారూర్ మండల జడ్పీటీసీ సుజాతా వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజూనాయక్, మాజీ మండలాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంతోష్ కుమార్, నాయకులు పెద్ది అంజయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బంట్వారం మండలంలో ఆయా గ్రామాల సర్పంచులు గోవింద్ రెడ్డి, స్ఫూర్తి మహిపాల్ రెడ్డి, నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాములు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు ఖాజాపాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహులు, రైతుబంధు సమితి అధ్యక్షుడు మాధవరెడ్డి, సీనియర్ నాయకులు బలవంత్‌రెడ్డి, కలీం, రాజు, సర్పంచులు బలవంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తొర్మామిడిలో భారీ ర్యాలీతో స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

వికారాబాద్, నవంబర్ 1 : కిడ్నాప్‌కు గురైన 14నెలల బాబును పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం జరిగింది. సీఐ టంగుటూరి శ్రీను తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన టేకు దుర్గమ్మ, భర్త దుర్గేశ్‌లు 14నెలల బాబుతో వికారాబాద్ పట్టణం గరీబ్‌నగర్‌లో పదిహేను రోజుల నుంచి అద్దెకు ఉంటున్నారు. మంగళవారం రాత్రి 9:30 గంటలకు బాబు కనిపించకపోవడంతో, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు కేసుకున్న పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి బాబు ఆచూకీ కోసం గాలించారు. ఇంటి పక్కకు కిరాయికి ఉండే గణేశ్ అనే వ్యక్తి బాబును కిడ్నాప్ చేసుకొని ఎత్తుకుపోయి తన సొంత అక్క వద్ద షాద్‌నగర్ చింతగూడవద్ద పెట్టినట్లు తెలుసుకున్నారు. బుధవారం గణేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా బాబును క్షేమంగా తీసుకొచ్చారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులకు బాబు ఈశ్వర్‌ను తల్లిదండ్రులకు అప్పగించారు. కేసును పరిశోధన చేసి చట్ట ప్రకారం తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు.